తెలుగు దినపత్రిక

# సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 35 | శనివారం 31.10. 2026 | పేజీలు :4 | వెల: 2


## జీవన ప్రమాణాలు పెరగడమే ఆర్థిక సూచీ



హైదరాబాద్: రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే బలమైన ఆర్థిక వృద్ధికి సూచిక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరడానికి అవసరమైన ప్రతిభ, పారిశ్రామిక సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం పుష్కలంగా ఉన్నాయన్నారు. స్థూల ఆర్థిక గణాంకాలు, తలసరి ఆదాయం పెరగడమేకాక సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మార్పు తెచ్చేలా పనిచేస్తున్నట్టు వ్యాఖ్యానించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా తుంగభద్ర బ్లాక్, శ్రవణ్‌కుమార్ హాల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రచురించే సమృద్ధి జర్నల్ ప్రత్యేక సంచికను భట్టి ఆవిష్కరించారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక సూచీలు పెరగడం మాత్రమే కాదని, యువతకు భద్రమైన ఉపాధి అవకాశాలు, ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు, వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలని అన్నారు. హైదరాబాద్‌లో కేంద్రీకృతమవుతున్న ఆర్థిక ప్రగతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలని ఆకాంక్షించారు. ఫ్రైట్ కారిడార్లు, ప్రత్యక్ష మార్కెట్ అనుసంధానాలు, జిల్లాల వారీగా పారిశ్రామిక అవకాశాల కల్పన ద్వారా పట్టణ, పల్లె ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించాలని సూచించారు.

మూసీనది పునరుజ్జీవం, భారత్ ఫ్యూచర్‌సిటీ వంటి కీలక పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన బడ్జెట్ నిర్వహణ, స్వచ్ఛ ఇంధన వినియోగం, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనే సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. రెండు రోజుల జాతీయ సదస్సులో 12 రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, విధాన నిపుణులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సంస్థ డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, అదనపు డైరెక్టర్ జనరల్ అనితా రామచంద్రన్ అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ శాంతా సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు నో ఎంట్రీ!

రూ.1.50 లక్షల కోట్ల భూముల రక్షణ

మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీం తీర్పు

భూముల విలువ రూ.50 వేల కోట్లు

దానం నాగేందర్ మా క్యాండిడేట్

సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ సూర్యోదయ వార్త ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలు, రాష్ట్ర అభివృద్ధి, కాళేశ్వరం ప్రాజెక్ట్, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలు, మెట్రో విస్తరణతో పాటు పలు అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దానం నాగేందర్ తమ అభ్యర్థి అని స్పష్టం చేశారు. ఎన్నికలు చిన్నవైనా, పెద్దవైనా తాను సీరియస్‌గానే తీసుకుంటానని, ఎన్నికలను క్యాజువల్‌గా తీసుకుని ఉంటే ఈ స్థాయికి వచ్చేవాడిని కాదని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి రానివ్వబోమని ధీమా మిగతా 2లో..


### ప్రక్షాళన సరే పేదల ఇళ్లు కూల్చొద్దు



హైదరాబాద్ సూర్యోదయ వార్త మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చి వేయడాన్ని మాత్రం మిగతా 2లో..

### యూపీలో మళ్లీ అధికారంలోకి

అమిత్ షా



హైదరాబాద్ సూర్యోదయ వార్త పార్టీ (బీజేపీ) అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఉత్తరప్రదేశ్‌లో ఉమ్మడి మిగతా 2లో..

### విద్యుత్ ఉద్యోగులకు గుడ్ న్యూస్

ఆర్టిజన్లు, పెన్షనర్లకు డీఏ, డీఆర్ పెంపు

విద్యుత్తు సంస్థల సీఎండీలను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

19.272 నుంచి 21.815 శాతానికి పెంపు

జూలై 1 నుంచి వర్తింపు

71,360 మందికి లబ్ధి

నెలకు రూ.14.63 కోట్ల అదనపు భారం



హైదరాబాద్ సూర్యోదయ వార్త రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి చెల్లించే కరువు భత్యం (డీఏ), కరువు

### హైస్పీడ్ రైళ్ల మార్గాల పనులు వేగవంతం చేయండి

నూతన రైలు మార్గాల మంజూరుకు అనుమతులు ఇవ్వండి

అనంతరంలో మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు చేయండి

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



తెలంగాణకు ప్రకటించిన హైస్పీడ్ రైళ్ల పనులు వేగవంతం చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మిగతా 2లో..

### "ఢిల్లీ ర్యాలీకి అడ్డంకులు"

10 లక్షల మందితో నిరసన సెగ

కేంద్రంపై రాహుల్ ఆరోపణలు



హైదరాబాద్ సూర్యోదయ వార్త ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ప్రతిపక్ష ఇండియా కూటమి నవంబర్ 1న భారీ ర్యాలీని తలపెట్టింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దాదాపుగా 10 లక్షల మంది ర్యాలీకి హాజరవుతారని చెబుతున్నారు. ఇదిలా ఉంటే, ఇతర రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వస్తున్న ప్రజల్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని

### ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీలేని పోరు

కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు

సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి వరుస విజయాలు

రెవెన్యూ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ సూర్యోదయ వార్త ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజీలేని వైఖరితో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మిగతా 2లో..

### జలమయంగా ప్రధాన రహదార్లు

ముంచెత్తిన భారీ వర్షం

నగర జీవనం అస్తవ్యస్తం

హైదరాబాద్‌ను ముంచెత్తిన కుండపోత వర్షం

పలు ప్రాంతాల్లో గంటల తరబడి నిలిచిపోయిన ట్రాఫిక్



హైదరాబాద్ సూర్యోదయ వార్త హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వానతో నగర జీవనం అస్తవ్యస్తంగా మారింది. గంటకు పైగా ఏకధాటిగా వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నగరంలోని ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, జూబ్లీహిల్స్, మిగతా 2లో..

### ఉద్రిక్తతగా ఈటల పాదయాత్ర



రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

ఈటల రాజేందర్

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర

ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక

02

నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్

డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన

### 'నా చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే'

పరువుల కొరత రానియ్యం

ఖర్గే వ్యాఖ్యలకు మోదీ కౌంటర్



నా జీవితంలో చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటాను" అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సమావేశంలో "మోదీ నాన్నకూడా వెళ్లిపోతారు" అని వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. ఈ వ్యాఖ్యలపై మిగతా 2లో..

### నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా

ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా

ప్రత్యేక సవరణ షెడ్యూల్

రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి




[redacted] రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల మిగతా 2లో..

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



## పోచాపూర్ మినీ గురుకులంలో 35 సీట్లు ఖాళీ..



**ప్రిన్సిపల్. కృష్ణవేణి**

**తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 30**

**( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ మినీ గురుకుల బాలికల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 35 బ్యాక్ లాక్ సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. 1వ తరగతిలో 12. రెండవ తరగతిలో 11. 3వ తరగతిలో 3. ఐదవ తరగతిలో 9 సీట్లు ఉన్నాయి. అర్హులు ఈనెల అక్టోబర్ 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థినిలకు. ఉచిత భోజనం. వసతి. పుస్తకాలు. దుస్తులు. అందిస్తామని తెలిపారు.

## సృజనాత్మక ఆలోచనలతో.. ఆవిష్కరణల వైపు అడుగులు...

**ములుగు జిల్లా అదన కలెక్టర్. స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు..**





**- ములుగు. అక్టోబర్ 30. ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి )**

స్థానిక సమస్యలకు పరిష్కారం చూపే సృజనాత్మక ఆలోచనలతో విద్యార్థులు ముందుకు రావాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు సూచించారు.ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగులో నిర్వహించిన 'వాక్ ఫర్ ఇన్నోవేషన్' కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ములుగు జూనియర్ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం వరకు ఈ వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం సాగింది..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలోని ప్రతిభను వెలికితీసి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ పరిసరాల్లోని సమస్యలను గుర్తించి, వాటికి ఉపయోగకరమైన పరిష్కారాలను ఆలోచించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వీరేందర్, ఈడీఎం దేవేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత, టీజీఐసీ గ్రాస్‌రూట్ లీడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**గ్రామ కమిటీ అధ్యక్షుడు. చీమల.శ్రీను**



**- మంగపేట, అక్టోబర్ 30. సూర్యోదయ వార్త.)**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని బాలన్నగూడెం లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో సేవలు మరింత సులభతరం కావడంతో పాటు, రేషన్ సరుకులను పారదర్శకంగా అందించేందుకు వీలవుతుందని వివరించారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఆహార భద్రతకు ముఖ్యమైన ఆధారమని, ప్రభుత్వ నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని శ్రీను స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని కోరారు ఈకార్యక్రమాలో గ్రామ మహిళలు.చెమల మౌనిక. కబాకు.సుకున.వట్టం. కిషన్ రావు.జిపిఓ.డీలరు. తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీలో నిధులపై రాజకీయ నాయకుల పెత్తనం ఏమిటి.?

- **గ్రామపంచాయతీ అభివృద్ధి అడ్డుకుంటున్న రాజకీయ నాయకులు..**
- **జీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర**



**వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త.)**

ఏజెన్సీ ప్రాంతంలో గ్రామపంచాయతీల నిధుల పై రాజకీయ నాయకుల పెత్తనం ఏమిటని,ఆదివాసి గ్రామాల అభివృద్ధికి అడ్డుపడితే సహించబోమని పూనెం సాయి మండిపడ్డారు.శుక్రవారం వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గ్రామపంచాయతీలో రాజకీయ పార్టీ నాయకుల పెత్తనం ఏమిటని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతిక్షణం రాజకీయ పార్టీల నాయకులు అడుగడుగున అడ్డుపడుతున్నారని అన్నారు.అమాయకమైన ఆదివాసీలను రాజకీయ పార్టీల తరపు నుండి సర్పంచులు గా గెలిపించి.ఎవరైతే పార్టీ అభ్యర్థులు ఉంటారో,వాళ్లు గెలుపొందే వరకే వారి బాధ్యత ఉంటుందని తర్వాత వారి విధులని గ్రామపంచాయతీ అభివృద్ధికి మాత్రమే నిర్వహించాలి తప్ప రాజకీయ పార్టీ నాయకుల మాటలు వినోదని ఆయన అన్నారు.ఏజెన్సీ గ్రామపంచాయతీలోకి రాజకీయ పార్టీ నాయకులను రాకుండా అడ్డుకున్నప్పుడే ఆదివాసి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన,మన చట్టాలు పూర్తి స్థాయిలో అమలు అవుతాయని ఆయన అన్నారు.ఆదివాసి గ్రామపంచాయతీలోకి రాజకీయ పార్టీలను రాకుండా బహిష్కరించాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఏజెన్సీ గ్రామపంచాయతీ అభివృద్ధికి రాజకీయ పార్టీలు నాయకులు అడ్డుపడితే సహించబోమని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వలన ఆదివాసి చట్టాలు రాలేదని ఎంతోమంది ఆదివాసి అమరవీరుల ప్రాణ త్యాగాలు చేస్తే ఆదివాసి చట్టాలు వచ్చాయని గుర్తుచేశారు.అలాగే ఆదివాసి ప్రజా ప్రతినిధులు కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని,ఈనాడు ఏజెన్సీ చట్టాలు ఉన్నందునే ఆదివాసి రిజర్వేషన్ పై గెలుపొంది అధికారంలో ఉన్నారని,అదే ఆ చట్టాలు నిర్వీర్యం జరిగితే రేపు ఈ రిజర్వేషన్ కూడా ఉండదని,ఇది ప్రతి ఒక్క ఆదివాసి ప్రజా ప్రతినిధిలు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఏజెన్సీ చట్టాలు నేడు రద్దు చేయాలని రాజకీయ పార్టీలే కంకణం కట్టుకున్నాయనీ ఈ సందర్భంగా తెలిపారు.అలాగే ఆదివాసి అభివృద్ధి జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూనెం విజయ్,ప్రసాద్, కృష్ణార్జునరావు ,దినేష్.తదితరులు పాల్గొన్నారు..

## రహదారి భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

- **బాణసంచా దుకాణాలకు అనుమతుల జారీలో నిబంధనలు పాటించాలి..**
- **ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ - సి.హెచ్. మహేందర్ జి.**



**ములుగు. అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**

రహదారి ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి ఆదేశించారు. దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలకు అనుమతులు జారీ చేసే ప్రక్రియలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో రహదారి భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, బాణసంచా దుకాణాల అనుమతులు, భద్రతా చర్యలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించాలని అధికారులకు సూచించారు.మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు, యువతకు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. యువత వ్యసనాల బారిన పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల స్థాయిల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు అగ్నిమాపక శాఖతోపాటు సంబంధిత శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాలు పొంది, వాటి ఆధారంగా జిల్లా కలెక్టర్ నుంచి తాత్కాలిక లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అనుమతుల జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. లైసెన్సులు పొందిన తర్వాతే అనుమతించిన ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దుకాణాల వద్ద అగ్నిప్రమాద నివారణ పరికరాలు, నీరు, ఇసుక అందుబాటులో ఉంచాలని తెలిపారు. వ్యాపారులు భద్రతా నిబంధనలు పాటిస్తున్నారో లేదో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి అధికారి శ్యామ్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, రవాణా శాఖ అధికారి ఈశ్వర్ సింగ్ ఠాకూర్, డీఎఫ్ఓ నాగరాజు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య...**



**మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 30 - ( సూర్యోదయ వార్త )**

– రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, శుక్రవారం మంగపేట మండలం లోని నిమ్మగూడెం గ్రామ పంచాయతీ లోని ఇటీవల ఐ టి డి ఏ (ట్రైబల్ వెల్ఫేర్ గ్రాంట్) నుండి మంజూరు చేసిన 11 సీసీ రోడ్లు 5లక్షల రూపాయలు మొత్తం 55 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..గ్రామాలను అభివృద్ధి చేయడంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే సీతక్క చొరవతో గ్రామాల్లో అనేక నూతన సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో సీతక్క కి ఎవరు సాటి లేరని అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో తట్టేడు మట్టి పోసిన దాకాలు లేవని ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత దాదాపు గా 80 % అంతర్గత రోడ్లు పూర్తి అయ్యాయి అని ఇంకో రెండేళ్ల పాలనా లో మిగిలిన రోడ్లు కూడా దాదాపు గా పూర్తి చేస్తాం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో..మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా సెక్రటరీ కర్రీ నాగేంద్రబాబు, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు,సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ,మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గంగినేని శేషగిరి, కొమరం నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నరు....

## ఇంకుడు గుంత పనులు ప్రారంభం..

- **ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసుకోవాలి.**
- **లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ - మొగిలిపల్లి రవీందర్..**

**తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 30 - ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**

– ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశెల గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టిన కుంట పనులను ఆయన పరిశీలించారు. అనంతరం లింగాల గ్రామంలో వి వి జి రాంజీ పథకం కింద వచ్చిన ఇంకుడు గుంత పనులను సర్పంచ్ మొగుడు పల్లి రవీందర్ ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న ఇంకుడు గుంత ల పనులను ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. మొడెం రాజేష్ . ఫీల్డ్ అసిస్టెంట్. ఊక ప్రసాద్ పంచాయతీ వార్డు మెంబర్లు. గ్రామస్తులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...




# అంగన్వాడి టీచర్లు. హెల్పర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ తేదీలు ఖరారు.

- నోటిఫికేషన్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు.
- అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించుటకు ములుగు జిల్లా కలెక్టర్ అనుమతి.
- ములుగు జిల్లా సంక్షేమ అధికారిని. ఈపి ప్రేమలత .




**ములుగు. అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**



– ములుగు జిల్లాలోని ఐసిడిఎస్ తాడ్వాయి – వెంకటాపురం ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 31 అంగన్వాడి టీచర్ల పోస్టులు. 104 అంగన్వాడి హెల్పర్ల పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించుటకు ములుగు జిల్లా కలెక్టర్ అనుమతి తెలిపారు . తాడ్వాయి ప్రాజెక్టు అంగన్వాడి టీచర్ పోస్టులు 04-11-2026 ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు. వెంకటాపురం ప్రాజెక్టు అంగన్వాడి టీచర్ పోస్టులకు . 05-11-2026 ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు . తాడ్వాయి ప్రాజెక్టు అంగన్వాడి హెల్పర్ పోస్టు 06-11-2026 ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు . వెంకటాపురం ప్రాజెక్టు అంగన్వాడి హెల్పర్ పోస్టులు ..07-11-2026 ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పై తేదీలలో ములుగు లోనే ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును. సంబంధిత సిడిపిఓ ఆఫీసు నందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలనలో అర్హులని ధ్రువీకరించబడిన వారికి మాత్రమే పైన తెలిపిన తేదీలలో నిర్ణీత సమయానికి ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ములుగు జిల్లా సంక్షేమ అధికారి . ఈపి. ప్రేమలత సూచించారు. అర్హుల జాబితాను సంబంధిత మండల పంచాయతీ. మండల తహసిల్దార్ . సిడిపిఓ కార్యాలయాల్లో మీ సమాచార మిత్తం ఉంచబడిందని తెలిపారు.

## సంతకాల ఫోర్జరీ.. పంచాయతీ కార్యదర్శి తొలగింపు..

## కార్యదర్శి ప్రసాద్ ను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారి..

**వాజేడు. ములుగు జిల్లా అక్టోబర్. 30 సూర్యోదయ వార్త )**



ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామపంచాయతీ ఔట్ సోర్సింగ్ కార్యదర్శి ప్రసాద్ ను విధుల నుంచి తొలగిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ బోర్క డే హేమంత్ సహదేవరావు ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభ. పంచాయతీ తీర్మానాల. రిజిస్టర్లలో తన సంతకాలను ఫోర్జరీ చేశారని ధర్మవరం గ్రామపం చాయతీ సర్పంచ్ సుమతి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. విచారణలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో చర్యలు తీసుకున్నారు. చెరుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి రేఖా శ్రీ కి ధర్మవరం అదనపు బాధ్యతలు అప్పగించినట్లు వాజేడు ఎంపీడీవో కృపాకర్ తెలిపారు..

## మాట్లాడే బొమ్మ ద్వారా విద్యార్థులకు అవగాహన...

- సురక్షిత. అసురక్షిత. పోక్సో చట్టంపై అవగాహన.
- బాలల హక్కులు స్వీయ రక్షణ పై సూచన చేసిన- జడ్జి చండీస్వరి. జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత.




**ఏటూరు నాగారం. ములుగు జిల్లా. అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**

ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని 12 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సురక్షిత. అసురక్షిత. స్పర్శ . పోక్సో చట్టంపై అవగాహన నిర్వహించారు. ములుగు జిల్లా జడ్జి చండ ీస్వరి. జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత విద్యార్థులకు బాలల హక్కులు. స్వీయ రక్షణ పై సూచనలు చేశారు. మాట్లాడే బొమ్మ ద్వారా అవగాహన కల్పించడంతోపాటు కేజీబీవీ విద్యార్థులకు ట్రంకు పెట్టెలు. బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగాలపల్లి గుట్టను టేబుల్ మౌంటెన్ తరహాలో అభివృద్ధి చేసేందుకు పరిశీలన

- రామప్పలో రూ.13 కోట్లతో ఐలాండ్ అభివృద్ధి.
- గ్రామాల్లో పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక యాప్.
- ఉపాధి కోరిన వారందరికీ జాబ్‌కార్డులు.. పని కల్పించాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి - దనసరి అనసూయ సీతక్క





**ములుగు. అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి )**

– ములుగు జిల్లాలోని జంగాల్‌పల్లి గుట్టను టేబుల్ మౌంటెన్ తరహాలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. జిల్లాలోని సహజ వనరులు, చారిత్రక ప్రదేశాలను పరిరక్షిస్తూ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.శుక్రవారం ములుగు నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని తన స్టేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనాలతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులు, పర్యాటక అభివృద్ధి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామీణ ఉపాధి, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించి, కొనుగోళ్లలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అటవీ అనుమతుల కారణంగా ముందుకు సాగని మారుమూల గ్రామాల రహదారి పనులపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సమన్వయంతో జిల్లా స్థాయి కమిటీ ద్వారా అనుమతుల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, ఐటీడీఏ ద్వారా ఇప్పటికే మంజూరైన రహదారి పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గత రెండు రోజులుగా ములుగు జిల్లాలో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు జిల్లా అభివృద్ధిపై సమీక్షించినట్లు తెలిపారు. జంగాల్‌పల్లి గుట్టకు దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో తాము సందర్శించిన టేబుల్ మౌంటెన్‌ను పోలిన ఆకృతి ఉందని వివరించారు. గుట్టపై నుంచి ఒకవైపు లక్నవరం, మరోవైపు రామప్ప కనిపించే మంచి వ్యూ పాయింట్ ఉన్నందున పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ఆర్కిటెక్ట్‌లు, ఇతర నిపుణులను ఆహ్వానించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.రామప్పలో రూ.13 కోట్లతో ఐలాండ్‌ను అభివృద్ధి చేస్తున్నామని, మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కొత్త డిజైన్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. జిల్లాలో వెలుగులోకి వస్తున్న గుహలు, గుట్టలు, కోటలు, పురాతన ఆలయాలను పరిరక్షిస్తామని పేర్కొన్నారు. పాత కట్టడాలకు భంగం కలగకుండా కొత్త నిర్మాణాలు చేపడతామని చెప్పారు.గ్రామ సమగ్ర ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో ఉన్న వసతులు, చేపట్టాల్సిన పనులు, మంజూరైన పనుల పురోగతి తదితర వివరాలను తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పనులకు సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా వాటి స్థితిని పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. ఏ గ్రామానికి ఏ పనులు మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, మిగిలిన పనులు ఎందుకు పూర్తి కాలేదనే వివరాలను తాను, సంబంధిత కార్యదర్శి, కమిషనర్ నేరుగా తెలుసుకొని అధికారులతో మాట్లాడేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు.ఎల్‌ఎన్‌పో పరిస్థితులను ఎదుర్కోవడంతోపాటు గ్రామాల్లో ఆస్తులను సృష్టించేందుకు ఉపాధి హామీ పథకంలో 375 రకాల పనులు చేపట్టవచ్చని వివరించారు.వీవో భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, గ్రంథాలయాలు, పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, వివాహ కార్యక్రమాల కోసం రూ.15 లక్షలతో భవనాలు నిర్మించుకోవచ్చని తెలిపారు. చెరువుల్లో పూడికతీత, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, మట్టి రోడ్లు, వ్యవసాయ క్షేత్రాలకు రహదారులు వంటి పనులు చేపట్టవచ్చన్నారు. బీటీ రహదారులను కూడా రూ.1,000 నుంచి రూ.1,500 కోట్లతో చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు.సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు ఉపాధి పనుల్లో చురుగ్గా వ్యవహరించాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పనులకు హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచడం ద్వారా మరిన్ని మెటీరియల్ పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రెండు నెలలకు పనులను మార్చుకుంటూ, ఒక్కోసారి 30 నుంచి 40 రకాల పనులు చేపట్టాలని సర్పంచులకు సూచించినట్లు తెలిపారు.ఇప్పటికే రెండుసార్లు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించామని, ఇటీవల అధికారులు, సర్పంచులతో కలిపి దాదాపు 23 వేల మంది పాల్గొన్నట్లు చెప్పారు. పనుల సమన్వయానికి ఎంపీడీవో చైర్మన్‌గా మండల స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కరువు కాలంలో ఉపాధి కోరిన వారందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి పని కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పని దొరకలేదనే పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనులను గుర్తించి, పనుల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సందర్భంలోనూ సూచిస్తున్నారని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో విస్తృత ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కొత్త రహదారుల నిర్మాణం, విద్యుత్ లైన్ల మార్పు, పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏ ప్రాంతంలో ఎందుకు నీటి సరఫరా నిలిచిందనే విషయాన్ని సంబంధిత వాట్సాప్ గ్రూపులు, పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు.తాగునీటి సమస్యలపై వాస్తవాలను తెలియజేస్తే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని, అవాస్తవ ప్రచారం చేయవద్దని మంత్రి కోరారు. కరువు పరిస్థితులను అధిగమించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్, డీఆర్‌డీఓ రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ.- సుధీర్ రామ్నాథ్ కేక న్.

**వెంకటాపురం. నూగూరు .అక్టోబర్ 30 ( సూర్యోదయ వార్త )**



వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ కేక న్ సుధీర్ రామ్నాథ్ ఐపీఎస్ వెంక టాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ పరిసరాల నిర్వహణ రికార్డులు మరియు రికార్డులు మరియు. పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా పోలీస్ స్టేషన్లోనే వివిధ రికార్డులను పరిశీలించి. రిసెప్షన్ కౌంటర్. సీసీటీ ఎన్ఎస్ నమోదు వివరాలు . ఈసాక్ష అమలు పురోగతిని సమీక్షించారు. కేసులకు సంబం ధించిన రికార్డులను నిబంధనలకు ప్రకారం క్రమబ ద్ధంగా నిర్వహించాలని పెండింగ్ లో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు. బెల్ ఆప్ ఆర్స్ కార్యాలయ గదులు. ఇతర ప్రాంగణాలను పరిశీలించిన ఎస్పీ. మరింత పరిశు భ్రతను పాటించాలని రికార్డుల నిర్వహణలో క్రమ శిక్షణ. విధి నిర్వహణలో బాధ్యత ప్రజలకు అందించే సేవలో నిబద్ధత పాటించాలని సిబ్బందికి సూచిం చారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించ డంతోపాటు పోలీస్ స్టేషన్ నిర్వహణలో పారదర్శకత. క్రమశిక్షణ. వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందిం చుకోవాలని ఎస్పీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి. ఏటూరి నాగారం మనన్ భ ట్ ఐపీఎస్. వెంకటాపురం సిఐ. ముత్యం రమేష్. సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్. వెంకటాపురం ఎస్ఐ. తిరుపతి. వాజేడు ఎస్సై జక్కుల సతీష్. పేరూరు ఎస్సై అశోక్. ఎస్సై తిరుపతి రెడ్డి. డిపిఆర్బి ఎస్సై శంకరయ్య. పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# 550 ఎకరాలను అమ్మేందుకు కాంగ్రెస్ కుట్ర



మియాపూర్‌లోని 550 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి కాపాడితే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విక్రయించేందుకు సిద్ధమవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు 'ఎక్స్'లో ఆరోపించారు. మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. సుప్రీంకోర్టు రికార్డులు పరిశీలిస్తే భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి స్పష్టమవుతుందని పేర్కొన్నారు.

మియాపూర్ భూ వివాదం 2003లోనే స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) రూపంలో సుప్రీంకోర్టుకు చేరిందని హరీశ్‌రావు వివరించారు. 2013లో అది సివిల్ అప్పీల్‌గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న విలువైన భూములు ప్రభుత్వ చేజారకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. 2015లో సీనియర్ న్యాయవాది సీ.ఎస్. వైద్యనాథన్‌ను ప్రభుత్వం తరఫున నియమించి న్యాయపోరాటం ప్రారంభించిందన్నారు. 2015 ఏప్రిల్ 7 నుంచి 2023 వరకు దాదాపు ఎనిమిదేళ్ల పాటు భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాడిందని పేర్కొన్నారు.

మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో 'ట్రినిటీ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ వర్సెస్ ఎం.ఎస్. మూర్తి' కేసు తీర్పులోని అంశాలను ప్రస్తావించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. 2023 జూన్ 15న గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌కు సంబంధించిన ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని, అప్పట్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని తెలిపారు. ఆ కేసులోనూ ప్రభుత్వం తరఫున సీ.ఎస్. వైద్యనాథన్ వాదించారని చెప్పారు. ట్రినిటీ కేసులో సాధించిన విజయంతోపాటు అందులోని చట్టపరమైన అంశాలే మియాపూర్ భూముల తుది తీర్పునకు బలమైన ఆధారాలుగా నిలిచాయని వివరించారు.

మియాపూర్ భూములకు సంబంధించి ప్రతి పిటిషన్, అఫిడవిట్, సమగ్ర ఆధారాలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని హరీశ్‌రావు అన్నారు. ఈ వివరాలన్నీ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తామే భూములను కాపాడినట్లు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రెస్‌మీట్లు పెట్టి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన అవి నిజాలు కావని పేర్కొన్నారు.

మియాపూర్‌లోని 550 ఎకరాల భూముల విలువ రూ.60 వేల కోట్లకు పైగా ఉంటుందని ముఖ్యమంత్రే ప్రకటించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇంతటి విలువైన ప్రభుత్వ భూములను విక్రయించేందుకే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భూముల విక్రయానికి ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఉండేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా అవసరాలకు, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాల్సిన విలువైన ప్రభుత్వ ఆస్తులను విక్రయించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



# 'మైలురాయి' టైటిల్ లాంచ్..

## నిర్మాతగా శ్రీ హన్సిక!




హన్సి ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం. 1గా శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మిస్తున్న కొత్త చిత్రం 'మైలురాయి'. తవిటిరాజు తలచితల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ డైరెక్టర్ రఘువర్ధన్ కోట్ల దర్శకత్వం వహిస్తున్నారు. యువ నటీనటులు జగన్ యోగిరాజు, నవ్య చిట్యాల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నటుడు దేవీ ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు లక్ష్మణ్ మీసాల, పవన్ రమేష్, సునందిని, అంజు వాల్గుమన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ లాంచ్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు, నిర్మాత, ఏపీ శాసనమండలి సభ్యుడు, ఏపీ గ్రీన్ ఛైర్మన్ శ్రీ నాగబాబు ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. 'మైలురాయి' సినిమా టైటిల్ చాలా ఆసక్తికరంగా ఉందని, నిర్మాత హన్సిక మంచి కథతో తన కెరీర్‌ను ప్రారంభించారని కొనియాడారు. ఔత్సాహిక దర్శకుడు, యువ హీరోతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని చెప్పారు. ఫిల్మ్ మేకింగ్‌లో మహిళలకు ఉండే బాధ్యత, క్రమశిక్షణ ఎంతో గొప్పవని, అశ్వనీదత్ కుమార్తెలు స్వప్న ప్రియాంక, నిహారిక, సుప్రియల బాటలోనే హన్సిక కూడా పయనిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిత్ర బృందానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాత శ్రీ హన్సిక పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. హన్సి ప్రొడక్షన్స్ తొలి చిత్రంగా వస్తున్న 'మైలురాయి' టైటిల్ పోస్టర్‌ను నాగబాబు గారి చేతుల మీదుగా విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోందని, త్వరలోనే టీజర్, పాటలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. సహ నిర్మాత తవిటిరాజు తలచితల మాట్లాడుతూ.. ఇదొక చక్కటి లవ్ అండ్ ఫ్యామిలీ డ్రామా చిత్రమని, టైటిల్ పోస్టర్ రిలీజ్ చేసిన నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. హీరో జగన్ యోగిరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నటించడం ఎంతో ఆనందంగా ఉందని, పోస్టర్‌కు మంచి స్పందన వస్తోందని చెప్పారు. త్వరలోనే టీజర్, పాటలు, ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తామని, అందరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు రఘువర్ధన్ కోట్ల మాట్లాడుతూ.. హన్సి ప్రొడక్షన్స్ ద్వారా దర్శకుడిగా పరిచయం కావడం సంతోషంగా ఉందని, 'మైలురాయి' భావోద్వేగాలతో కూడిన లవ్ స్టోరీ అని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా అలరిస్తుందని తెలిపారు.

# 'మెగావర్స్'గా మెగాస్టార్ కొత్త ప్రయాణం..

## 'అఫీషియల్ ప్రకటన చేసిన నెట్‌ఫ్లిక్స్




మెగాస్టార్ చిరంజీవి మరో కొత్త ప్రయాణానికి సిద్ధమయ్యారు. దశాబ్దాలుగా వెండితెరపై తన నటన, డ్యాన్సులు, యాక్షన్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన ఇప్పుడు ఓటీటీ వేదికపై టాక్ షోతో సందడి చేయనున్నారు. చిరంజీవి ప్రధాన ఆకర్షణగా తెరకెక్కుతున్న ఈ కార్యక్రమానికి 'మెగావర్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ షోను అధికారికంగా ప్రకటిస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "మాస్‌కి గ్రామర్.. స్టైల్‌కి డెఫినిషన్.. మెగాస్టార్ ఈజ్ హియర్!" అంటూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఈ కార్యక్రమాన్ని ప్రకటించింది. దీంతో చిరంజీవి అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. సినిమాలతో పాటు టాక్ షో ద్వారా ఆయన ప్రేక్షకులతో ఎలా ముచ్చటిస్తారోనని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

చిరంజీవి గతంలో 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తనదైన మాటతీరు, ఆత్మీయమైన పలకరింపులతో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ఓటీటీ వేదికను ఎంచుకున్నారు. 'మెగావర్స్' కార్యక్రమం షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తుంది. తొలి ఎపిసోడ్‌లో హాస్యనటుడు బ్రహ్మానందంతో పాటు సునీల్, సత్య పాల్గొన్నట్లు సమాచారం. చిరంజీవి, బ్రహ్మానందం కలిసి వెండితెరపై ఎన్నో సందర్భాల్లో ప్రేక్షకులను నవ్వించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ టాక్ షో వేదికపై కలిస్తే ఎలాంటి సరదా సంభాషణలు సాగుతాయన్న ఆసక్తి నెలకొంది. బ్రహ్మానందంతో చిరంజీవికి ఉన్న అనుబంధం, వారిద్దరి మధ్య ఉండే హాస్యభరిత సంభాషణలు ఈ ఎపిసోడ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. సునీల్, సత్యల రాకతో వినోదం మరింత పెరిగే అవకాశం ఉంది. తెలుగు ఓటీటీ, బుల్లితెర రంగాల్లో ప్రముఖులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించే కార్యక్రమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. నందమూరి బాలకృష్ణ 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంతో ప్రేక్షకులను అలరించగా, జగపతి బాబు కూడా ఓటీటీ వేదికపై కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో చిరంజీవి టాక్ షోపై కూడా అంచనాలు పెరిగాయి.'మెగావర్స్'లో రాబోయే ఎపిసోడ్‌లకు మరికొందరు సినీ ప్రముఖులు అతిథులుగా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే వారి వివరాలు ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రకటన వెలువడగా, స్ట్రీమింగ్ తేదీ, ట్రైలర్ విడుదల వివరాలు ప్రకటించాల్సి ఉంది. నెట్‌ఫ్లిక్స్ నుంచి వచ్చే తదుపరి అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# నా సర్వస్వాన్ని ధారపోశా

## ఇలాంటి పవర్ ఫుల్ పాత్ర చేయడం నా కెరీర్‌లో ఇదే మొదటిసారి..: రెజీనా



టాలెంటెడ్ నటి రెజీనా త్వరలో డివోషనల్ కామెడీ మూవీ 'మూకుత్తి అమ్మన్ 2'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 2020లో వచ్చి ఘనవిజయం సాధించిన 'మూకుత్తి అమ్మన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. అగ్ర దర్శకుడు సుందర్ సి తెరకెక్కిస్తుండగా.. ఐషారీ కె. గణేష్ నిర్మిస్తున్నారు. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార, ఖుష్బూ, స్నేహా వంటి స్టార్ హీరోయిన్లు కూడా నటిస్తుండటం విశేషం. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 6న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నటి రెజీనా మాట్లాడిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుందర్ సి పనితీరును రెజీనా ప్రత్యేకంగా కొనియాడారు. తమిళ చిత్ర పరిశ్రమలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన, వేరే ఇండస్ట్రీలకు వెళ్లకుండానే తమిళ సినిమాలను పాన్-ఇండియా స్థాయికి తీసుకెళ్లడం అద్భుతమని ప్రశంసించారు. ఈ సినిమాలో తనకు 'భైరవి' అనే అత్యంత శక్తివంతమైన, పూర్తిస్థాయి కమర్షియల్ విలన్ పాత్ర ఇచ్చినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తన ఇరవై ఏళ్ల కెరీర్‌లో ఇలాంటి పవర్‌ఫుల్ నెగెటివ్ రోల్ చేయడం ఇదే మొదటిసారని, ఈ పాత్ర కోసం తాను తన సర్వస్వాన్ని ధారపోశానని తెలిపారు. నయనతారతో తన మధ్య జరిగే పోరాటం సీన్స్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పిస్తాయని రెజీనా అన్నారు. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించిన నిర్మాత ఇషారీ కె. గణేష్‌కి రెజీనా కృతజ్ఞతలు తెలిపారు. పూజా కార్యక్రమం నుంచి ప్రీ-రిలీజ్ ఈవెంట్ వరకు ప్రతీ విషయాన్ని ఆయన ఎంతో గ్రాండ్‌గా హ్యాండిల్ చేశారని చెప్పారు. ఇలాంటి భారీ మహిళా ప్రధాన చిత్రాలను నిర్మించడం తనలాంటి ఎంతోమంది నటీమణులకు కొత్త ఆశను, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని అన్నారు. మహిళా ప్రాధాన్యత ఉన్న కథలను నమ్మి ముందుకు వస్తున్న నిర్మాతలకు మద్దతుగా నిలవాలని కోరారు.

# అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్..

## ధనుష్ 'ఓం' సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఓం -- చాప్టర్ 1. 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి.

'ఓం' చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో 'చాప్టర్ 1' అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత ఫ్లిక్ట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు.

# భారీ సాహసానికి పూనుకున్న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్..

## ఒకేసారి నాలుగు క్రేజీ చిత్రాల డిస్ట్రిబ్యూషన్!





ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాణ, పంపిణీ సంస్థ 'శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్' మరో భారీ సాహసానికి సిద్ధమైంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నేతృత్వంలోని ఎస్‌వీసీ సంస్థ, రాబోయే రోజుల్లో ఏకంగా మూడు భారీ సినిమాల డిస్ట్రిబ్యూషన్ హక్కులను దక్కించుకుని సంచలనం సృష్టించింది. ఒకేసారి నాలుగు భారీ చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రంగం సిద్ధం చేస్తోంది.

ఈ జాబితాలో దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రామాయణ్'తో పాటు, కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న క్రేజీ మూవీ 'సీన్' టాలీవుడ్ యువ సామ్రాట్ నాగ చైతన్య నటిస్తున్న సరికొత్త చిత్రం 'వృషకర్మ' అలాగే రష్మిక మందన్నా నటించిన మైసా సినిమాలు ఉన్నాయి. ఈ నాలుగు భారీ ప్రాజెక్టులను ఎస్‌వీసీ సంస్థ పంపిణీ చేయబోతుండటంతో టాలీవుడ్ వర్గాల్లో మరియు సినీ పరిశ్రమలో ఈ వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అగ్రశ్రేణి నిర్మాణ సంస్థగా పేరున్న ఎస్‌వీసీ, ఈ చిత్రాల ద్వారా డిస్ట్రిబ్యూషన్ రంగంలో తన హవాను మరింత చాటుకోవడానికి ప్రణాళికలు రచిస్తోంది. రామాయణ్, సీన్ చిత్రాలు ఈ దీపావళి కానుకగా విడుదల కాబోతుండగా, రష్మిక మందన్నా మైసా నవంబర్ చివరి వారంలో వృషకర్మ డిసెంబర్‌లో రాబోతుంది.

# 'కల్ట్' ట్రైలర్ రిలీజ్

## రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!




టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కల్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.

గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి.